క్లుప్తంగా

పర్యావరణాన్ని పరిరక్షించుకుందాం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

కంబదూరు: పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని స్కౌట్ మాస్టర్ విజయ్‌కుమార్, ఉపాధ్యాయుడు చిత్తప్ప అన్నారు. శనివారం ములకనూరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎర్త్ అవర్ అనే అంశంపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఉపాధ్యాయులు హనుమంత్‌రెడ్డి, విజయలక్ష్మి, కళ్యాణి, మారుతీష్, శివానంద, సురేష్, బాబు, శివయ్య పాల్గొన్నారు.

భంభంబాబా ఉరుసు ప్రారంభం

రాయదుర్గంటౌన్: పట్టణంలోని సద్గురు భంభం బాబా ఉరుసు శనివారం ప్రారంభమైంది. స్వామి సందల్ ముబారక్ (గంధం) ఉత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఉరుసులో భాగంగా 24న మహాయోగి భంషేక్ అబ్దుల్ స్వామి చిత్రపటం ఊరేగింపు, సాయంత్రం దర్గాలో చిరాఖేస్ (దీపారాధన), 25న షంషీర్ (బ్రహ్మోత్సవం), జియారత్, పౌర్ణమి, గురుపూజ పీఠాధిపతులతో ఆధ్యాత్మిక ఉపన్యాసం ఉంటుంది.

ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



పిల్లలపల్లిలో ప్రచారం చేస్తున్న చందన శివాజీ

బ్రహ్మసముద్రం: త్వరలో జరగబోవు ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని వైఎస్సార్‌సీపీ నాయకురాలు చందన శివాజీ కోరారు. శనివారం మండలంలోని పిల్లలపల్లి ఎస్సీ కాలనీలో ఇంటింట ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ కంభం చంద్రశేఖర్ రెడ్డి, సర్పంచ్ తలారి గోవిందప్ప, మాజీ సర్పంచ్ వడ్డే వెంకటేశులు, నాయకులు హనుమంత రెడ్డి, తిమ్మరాయుడు, ఈశ్వర్ రెడ్డి, అంజి, ఏసేఫ్, జానీ , ధనుంజయ, అనంద్, ఈశ్వర్ పాల్గొన్నారు.

క్షయవ్యాధి దినోత్సవంపై ర్యాలీ

ఉరవకొండ: మండలంలోని రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రపంచ క్షయవ్యాధి దినోత్సవం సందర్భంగా శనివారం చైతన్య ర్యాలీ చేశారు. రాకెట్లలో జరిగిన ర్యాలీలో వైద్యాధికారి వెంకటేష్‌నాయక్ మాట్లాడుతూ క్షయ లక్షణాలున్న వారికి ఉదయం, సాయంత్రం జ్వరం రావడం , బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం ఉంటుందన్నారు. కార్యక్రమంలో సీహెచ్ఓ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ షఫీ, సూపర్‌వైజర్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దాడులు జరిగితే సమాచారం ఇవ్వండి

కూడేరు: మహిళలపై ఎవరైనా దాడులు చేస్తే డయల్ 100కి సమాచారం ఇవ్వాలని సీఐ శివరాముడు తెలియజేశారు.శనివారం అరవకూరు గ్రామంలో సిబ్బందితో కలిసి పర్యటించారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి మేము బ్యాంక్ నుంచి ఫోన్ చేస్తున్నాము..మీ ఏటీఎం పిన్ లేదా ఓటీపీ నంబర్ చెప్పాలని అడిగితే చెప్పొద్దని సూచించారు.

సరిహద్దుల్లో నిఘా పెంచాలి



ఎరడికెర చెక్ పోస్టుల్లో రికార్డులు పరిశీలిస్తున్న డీఎస్పీ శ్రీనివాసులు

బ్రహ్మసముద్రం : అంతరాష్ట్ర సరిహద్దుల్లోని చెక్ పోస్టుల వద్ద భద్రతా సిబ్బంది నిఘా పెంచాలని డీఎస్పీ బి. శ్రీనివాసులు ఆదేశించారు. శనివారం సాయంత్రం మండలంలోని కర్ణాటక సరిహద్దు ప్రాంతమైన ఎరడికెర చెక్ పోస్టును ఆయన పరిశీలించారు. చెక్ పోస్టుకు సంబంధించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్ణాటక ప్రాంతం నుంచి వచ్చే వాహనాలను తనిఖీ చేయాలని, రికార్డులను పరిశీలించాలని సూచించారు. చెక్ పోస్టు సిబ్బంది వీఆర్వో లాలుస్వామి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

ఉరవకొండ: ఎన్నికల నేపథ్యంలో అణువణువునా ఫ్లైయింగ్ స్క్వాడ్ తనిఖీలు చేస్తున్నారు. శనివారం అనంతపురం- బళ్లారి 42వ జాతీయ రహదారిపై వాహనాలను ఉరవకొండ ఫ్లయింగ్ స్క్వాడ్ పర్యవేక్షణ అధికారి డీటీ హరిప్రసాద్, ఏఎస్ఐ ఆజాద్ తనిఖీ చేశారు. కర్ణాటక నుంచి అనంతపురం, ఉరవకొండకు వస్తున్న వాహనాలను బృందం సభ్యులు తనిఖీ చేశారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు

గుమ్మఘట్ట: మండలంలోని సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక గ్రామాల్లో డీఎస్పీ శ్రీనివాసులు ఆధ్వర్యంలో పోలీసులు శనివారం కవాతు నిర్వహించారు. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఎన్నికల్లో స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవచ్చని డీఎస్పీ కోరారు. కార్యక్రమంలో రూరల్ సీఐ ప్రసాద్‌బాబు, ఎస్ఐలు గుమ్మఘట్ట, కణేకల్లు,డి.హిరేహాళ్ వెంకటేశ్వర్లు, శ్రీనివాసులు, గురుప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

ఇంటింటికీ విశ్వన్న విస్తృత ప్రచారం





ఇందిరానగర్‌లో ఇంటింటా ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు విశ్వ, శంకరనారాయణ, జిల్లా అధ్యక్షుడు పైలా , ఇంటింటా ఓట్లు అభ్యర్థిస్తున్న అభ్యర్థులు

ఉరవకొండ: పట్టణంలో 'ఇంటింటికీ విశ్వన్న' కార్యక్రమం విస్తృతంగా చేపట్టారు. శనివారం స్థానిక పాతపేట ఆంజనేయస్వామి, ఇందిరానగర్‌లోని వీరాంజనేయస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేయించిన అనంతరం ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి విశ్వేశ్వరరెడ్డి, ఎంపీ అభ్యర్థి శంకరనారాయణ, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే, ఎంపీ అభ్యర్థులు మాట్లాడుతూ జగనన్న పాలనపై ప్రజలు సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ప్రతి ఇంటా ఆదరిస్తున్నారని అన్నారు. ఓటింగ్ కోసం ప్రజలు ఎంతో ఆతృతగా ఎదురుచూస్తున్నారని, జగనన్నను మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. కార్యక్రమంలో ఎంపీపీలు నరసింహులు, అంగదాల గీత, జెడ్పీటీసీ ఏసీ పార్వతమ్మ, కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ గోవిందు, సర్పంచ్ లలితమ్మ, ఉపసర్పంచ్ వన్నప్ప, పార్టీ పట్టణ కన్వీనర్ ఏసీ ఎర్రిస్వామి, సమన్వయకర్త ఓబన్న, సుద్దాల వెంకటేష్, పార్టీ నాయకులు తిప్పయ్య, చందా చంద్రమ్మ, పామిడి సలీం, ఆసీఫ్, గట్టు ఎర్రిస్వామి, వడ్లషేక్షావలి, మీరంబాషా, పామిడిసలీం, వడ్లసలీం తదితరులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌తోనే అన్ని వర్గాల సంక్షేమం

- ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య



ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య, నాయకులు

కళ్యాణదుర్గం: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ఎమ్మెల్యే అభ్యర్థి, ఎంపీ తలారి రంగయ్య అన్నారు. శనివారం ఉదయం మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు, సాయంత్రం 17వ వార్డులలో వైఎస్సార్‌సీపీ నాయకులతో పాటు అభ్యర్థి తలారి రంగయ్య ప్రచారం చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలతో తాము ఎంతో సంతోషంగా ఉన్నామని రంగయ్య వద్ద ప్రజలు చెప్పారు. మరోసారి వైఎస్సార్‌సీపీని ఆదరించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి, తాలూకా కురబ సంఘం అధ్యక్షుడు దొణస్వామి, పట్టణ కన్వీనర్ గోపారం శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ రాజ్‌కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణి, రాష్ట్ర జానపద, నృత్య అకాడమీ చైర్మన్ బాబురెడ్డి, జెడ్పీటీసీ బొమ్మన్న, డీసీసీబీ డైరెక్టర్ రామాంజనేయులు, మార్కెట్ యార్డు చైర్‌పర్సన్ తిమ్మరాజమ్మ, ఎంపీపీ మారుతమ్మ, ఆయా వార్డుల కౌన్సిలర్లు అర్చన, రాజేశ్వరి, లక్ష్మన్న, పరమేశ్వరప్ప, సురేష్, సీనియర్ నాయకులు సుధీర్, తిరుమల వెంకటేశులు, రామచంద్ర, వెలుగు నాగరాజు, కోఆప్షన్ సభ్యులు అఫ్జల్, సురేష్, రామాంజనేయులు, ఎంఎస్ రాయుడు, బాబా, నాగరాజు, రేవన్న గౌడ్, పరంధామరెడ్డి, మల్లికార్జున, శ్రీకాంత్‌రెడ్డి, షేక్షావలి, దివ్య, చందన శివాజీ, నాయకులు శ్రీకాంత్, మారుతి, చరణ్, వంశీ, బిక్కిహరి, జాకీర్, జోసెఫ్ కిశోర్, మల్లన్న, టైలర్ శీను, రామిరెడ్డి పాల్గొన్నారు.

బాధితులను పరామర్శించిన ఎంపీ

కంబదూరు: మండలంలోని కురాకులపల్లి - అచ్చంపల్లి గ్రామాలకు మధ్యలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గంగమ్మ, లక్ష్మీనరసమ్మ, సిద్దమ్మ, అభిషేక్, లక్ష్మీనరసమ్మ గాయపడి, కళ్యాణదుర్గం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం విదితమే. బాధితులను ఎంపీ, వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య శనివారం ఆర్డీటీ ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఆర్థిక సాయం అందించి, అండగా ఉంటామని భరోసా కల్పించారు.

టీడీపీ, కాంగ్రెస్ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీ చేరికలు



పార్టీలోకి చేరిన వారితో ఎంపీ రంగయ్య, నాయకులు

కంబదూరు: నియోజకవర్గంలో టీడీపీ, కాంగ్రెస్ పార్టీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి భారీగా చేరారు. మండలంలోని డీ చెన్నేపల్లికి చెందిన టీడీపీ కుటుంబాలు ఎంపీ తలారి రంగయ్య సమక్షంలో శనివారం వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. కాంగ్రెస్ నుంచి రాము, టీడీపీ నుంచి ఓబుళేష్, మల్లేశ్వరి,టైలర్ లక్ష్మిదేవి, మురళి, మంజుళ, లక్ష్మన్న, కిష్టమ్మ, శ్రీదేవి, రమేష్, శ్రావణి, శ్రీనివాసులు, దేవీతో పాటు 30 కుటుంబాలు వైఎస్సార్‌సీపీలో చేరాయి.

నేడు ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య పర్యటన

కళ్యాణదుర్గం: పట్టణంలోని 7వ వార్డులో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తలారి రంగయ్య ఆదివారం పర్యటించనున్నట్లు మండల కన్వీనర్ గోపారం శ్రీనివాసులు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 7 గంటలకు స్థానిక దొడగట్ట రోడ్డులోని పూర్ణానంద స్వామి ఆశ్రమం నుంచి ప్రచారం ప్రారంభమవుతుందన్నారు. పార్టీ నాయకులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి



కూడేరు: మాట్లాడుతున్న డీఎస్పీ శివ భాస్కర్ రెడ్డి

కూడేరు: మండలంలో ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు డీఎస్పీ శివ భాస్కర్ రెడ్డి తెలిపారు. శనివారం ఆయన కూడేరు పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. సమస్యాత్మక గ్రామాలపై సిబ్బందితో ఆరా తీశారు. ఇప్పేరు గ్రామంలో ఏప్రిల్ 2 నుంచి మూడు రోజుల పాటు శంభు లింగేశ్వర స్వామి ఆలయంలో సుబ్రహ్మణ్య స్వామి, గౌరిదేవి, నవగ్రహాల ప్రతిష్ఠ జరగనుంది. అనంతరం 40 రోజుల పాటు గ్రామంలో మాంసం తినరాదని గ్రామస్తులు నిర్ణయించుకున్నారు. కాగా రంజాన్ మాసం కావడంతో ముస్లింలు మాంసాహారం తినకుండా ఉండలేమంటున్నారు. దీంతో హిందూ, ముస్లింలకు సంబంధించిన పెద్దలతో డీఎస్పీ సమావేశమై, సర్దిచెప్పారు. గొడవలు పడకుండా హిందూవులు, రంజాన్‌ను ముస్లింలు భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సీఐ శివరాముడు, సిబ్బంది పాల్గొన్నారు.

అంబేడ్కర్ ఆశయ సాధనకు కృషి చేద్దాం



అంబేడ్కర్ యువజన సంఘం నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

ఉరవకొండ: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఆశయ సాధనకు పాటుపడదామని వక్తలు అభిప్రాయపడ్డారు. శనివారం పట్టణంలోని 3వ వార్డు జోగప్ప వీధిలో అంబేడ్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో బీఆర్ అంబేడ్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహాన్ని అనంతపురానికి చెందిన చింతపర్తి చంద్రయ్య, ఆదినారాయణ, బాల సుబ్రమణ్యం చేతులమీదుగా ఆవిష్కరించారు. అనంతరం యువజన సంఘం ప్రతినిధి తమ్మన్న అధ్యక్షతన జరిగిన సమావేశంలో విగ్రహ దాత గంగోల రాజును యువజన సంఘం నేతలు, దళిత సంఘం నేతలు సన్మానించారు. యువజన సంఘం నాయకులు మోహన్, కృష్ణ, తేజ, చాముండేశ్వరీ, హరి, కిశోర్, అజిత్, సురేష్, సాయిగిరి, కార్తీక్, చైతన్య, భవాని, హరినాథ్, హనుమేష్, సూర్యనారాయణలు పాల్గొన్నారు.

31లోపు దరఖాస్తు చేసుకోండి

కంబదూరు: నూతిమడుగు ఏపీఆర్ఎస్‌లో 6,7,8 తరగతుల్లో ప్రవేశానికి ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ మల్లికార్జునుడు తెలిపారు. వచ్చే నెల 25న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

అంజన్నకు అభిషేకం

బొమ్మనహాళ్: ప్రసిద్ధి చెందిన నేమకల్లు అంజన్నకు శనివారం అభిషేకం నిర్వహించారు. స్వామి మూలవిరాట్‌ను పట్టువస్త్రాలు, పుష్పాలతో శోభాయమానంగా అలంకరించారు. అర్చకులు అనిల్‌కుమార్‌స్వామి, సంతోష్‌కుమార్‌స్వామి కుంకుమార్చన,పంచామృతాభిషేకం, ఆకుపూజ చేశారు. అన్నదానం చేశారు.

ఎలుగు బంట్ల సంచారంతో బెంబేలు

కుందుర్పి: బెస్తరపల్లి-కెంచంపల్లి గ్రామాల మధ్య ఊటవంక, నల్లకట్టవ ప్రాంతాల్లో ఎలుగుబంట్లు సంచరిస్తుండడంతో రైతులు, ప్రజలు భయాందోళన చెందుతున్నారు.చీకటిపడితే ఎలుగుబంట్లు రోడ్లపైకి వ్యవసాయ తోటల్లో సంచరిస్తున్నాయన్నారు. ఇటీవల సాసులకుంట సమీపంలో ఓ రైతుపై ఎలుగుబంటి దాడిచేసి తీవ్రంగా గాయపరిచింది.

ఓమినీ వాహనం బోల్తా

కుందుర్పి: శీగలపల్లి- నాగేపల్లి రహదారిలో అమరాపురానికి చెందిన ఓమినీ వాహనం శనివారం ప్రమాదవశాత్తూ రోడ్డు పక్కన గోతిలో పడింది. దీంతో అందులో ప్రయాణిస్తున్న అమరాపురం మండలం దేవనహళ్లికి చెందిన ముగ్గురికి స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు గాయపడిన వారిని కర్ణాటకలోని పరశురాంపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

వైభవంగా లక్ష్మీ నరసింహస్వామి ఉత్సవం



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి



పొర్లు దండాలు పెడుతున్న భక్తులు

బొమ్మనహాళ్: మండలంలోని ఉప్పరహాళ్‌లో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఉత్సవం వైభవంగా శనివారం జరిగింది. ఉదయం 10 గంటలకు స్వామిని ఊరేగింపుగా ఉద్దేహాళ్ సమీపంలోని వేదావతి హగరికి తీసుకెళ్లి, నది ఒడ్డున స్వామికి ప్రత్యేక జలంతో స్నానాదులు చేయించి, నది ఒడ్డున కొలువుదీర్చారు. ఈ సందర్భంగా స్వామికి ప్రత్యేక పుష్పాలంకరణ, ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. అనంతరం వేదవతి హగరిలో వేలాదిగా భక్తులు స్వామికి ఆశీర్వాదం కోసం భక్తులు నీటిలో మునిగి పొర్లు దండాలు పెట్టారు. అనంతరం సాయంత్రం ఉప్పరహాళ్‌లో లక్ష్మీనరసింహస్వామిని ఊరేగించారు. ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల నుంచి వచ్చిన భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. ఎస్ఐ శ్రీనివాసులు ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉద్దేహాళ్ గ్రామ శివారులోని వేదావతి హగరి వద్ద వైఎస్సార్‌సీపీ నాయకులు మోహన్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, కోటేశ్వరరెడ్డి, రామాంజనేయులు, వంశీనాథ్‌రెడ్డి, కావలి రవి తదితరుల ఆధ్వర్యంలో వేలాది మందికి అన్నదానం చేశారు.

నిబంధనలు అమలు చేయాలి

బొమ్మనహాళ్: ఎన్నికల నియమావళిని పక్కాగా అమలు చేయాలని తహసీల్దార్ రామాంజనమ్మ, ఎంపీడీఓ విజయమ్మ ఆదేశించారు. శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, డిజిటల్ అసిస్టెంట్లు, అగ్రికల్చర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎంఈఓ మల్లికార్జున, ఏఓ సాయికుమార్ పాల్గొన్నారు.

73 మంది గైర్హాజరు

కూడేరు: మండలంలో పది పబ్లిక్ పరీక్షల్లో భాగంగా శనివారం ఫిజికల్ సైన్స్ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. 73 మంది విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు ఎంఈఓ చంద్రశేఖర్ తెలిపారు. కూడేరు హైస్కూల్ కేంద్రంలో 299 మందికిగాను 43 మంది, కేజీబీవీ కేంద్రంలో 159 మందికిగాను 30 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు ఎంఈఓ తెలిపారు. చీఫ్ అధికారులు దిలీప్ కుమార్, తిమ్మప్ప, డిపార్టుమెంటల్ అధికారులు నరహరి, రాఘవేంద్ర పరీక్ష కేంద్రాలను పర్యవేక్షించారు.

బియ్యం పంపకాల్లో పేచీ

కణేకల్లు: నాన్ ఆయకట్టు రైతుల నుంచి అక్రమంగా సేకరించిన బియ్యం పంపకాల్లో పేచీ రావడంతో అధికారులు, సిబ్బందికి మధ్య మనస్పర్థలు తలెత్తాయి. వివరాల్లోకెళ్లితే కణేకల్లు హెచ్చెల్సీ సబ్ డివిజన్ పరిధిలో 36 వేల ఎకరాల ఆయకట్టుతో పాటు దాదాపు 10 వేల ఎకరాలకు పైగా నాన్ ఆయకట్టు ఉంది. నాన్ ఆయకట్టు రైతులు హెచ్చెల్సీ, డిస్ట్రిబ్యూటరీ బ్రాంచ్ కాల్వలోని నీటిని చౌర్యం చేసి పంటలు సాగు చేస్తుంటారు. నాన్ ఆయకట్టు రైతులకు నీరు అవసరమైతే... అధికారులకు కాసులు అవసరం. అందుకే జలచౌర్యం జరుగుతున్నా అధికారులు పట్టించుకోరు. జలచౌర్యానికి ప్రతిఫలంగా నాన్‌ఆయకట్టు రైతులు అధికారులకు డబ్బు లేదా వరి ధాన్యం సమర్పిస్తుంటారు. ఈసారి అధికారులు వరిధాన్యం వైపు మొగ్గు చూపారు. నాన్ ఆయకట్టు రైతులనుంచి వరిధాన్యం సేకరణకు పర్మినెంట్ లస్కర్లతోపాటు అవుట్ సోర్సింగ్ లస్కర్లను అధికారులు వినియోగించుకున్నారు. వీరు ఆయా రైతుల వద్దకెళ్లి ధాన్యం సేకరించారు. అనంతరం రైస్‌మిల్లులో క్రషింగ్ చేయించిన లస్కర్లు దాదాపు 160 బస్తాల (బస్తా 50 కేజీలు) బియ్యాన్ని ఓ అధికారికి అప్పగించినట్లు తెల్సింది. ఆ అధికారి బియ్యం బస్తాలను పైస్థాయి అధికారులతోపాటు ఇక్కడున్న కొందరికి వాటాలుగా పంచినట్లు సమాచారం. అయితే సబ్ డివిజన్ కార్యాలయంలో పని చేస్తున్న సిబ్బందికి వాటాల్లో చోటు దక్కలేదు. పంపకాలపై తీవ్ర అసంతృప్తితో ఉన్న కొంతమంది సిబ్బంది... శనివారం కార్యాలయానికొచ్చిన సబ్ డివిజన్ అధికారుల వద్ద ఆవేదన వెళ్లగక్కారు. ఇంత భారీగా వసూళ్లు చేసి తమకు ఒక బస్తా అయినా ఇవ్వకపోతే ఎలా? అంటూ వారు అసహనం వ్యక్తం చేశారు. గుట్టుగా సాగే అనధికారిక బియ్యం లెక్కలు బయటకు పొక్కేసరికి అధికారులు ఏం సమాధానం చెప్పాలో తెలియక తేలు కుట్టిన దొంగల్లా ఉండిపోయారు. అంతేకాక కణేకల్లు చెరువులో డిపార్ట్‌మెంటు అంతా పంచుకుంటాం అంటూ 60 కేజీలకు పైగా చేపలు తీసుకొచ్చి.. కొందరే పంచుకోవడం విభేదాలకు దారితీసింది. దీంతో లస్కర్లను కార్యాలయానికి పిలిపించి అధికారి అందరికీ చివాట్లు పెట్టారు. ఇది ఆ నోటా, ఈ నోటా వైరల్ కావడంతో స్థానిక విలేకర్లు కార్యాలయానికెళ్లగా...అధికారులు మౌనం వహించారు.

సంక్షేమంపై ఇంటింటికీ వివరించండి





సమావేశంలో మాట్లాడుతున్న మెట్టు గోవిందరెడ్డి,లక్ష్మీనరసింహస్వామికి పూజలు చేస్తున్న మెట్టు

- ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి

రాయదుర్గం (డీ హీరేహాళ్): సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమంపై ప్రతి ఇంటికీ వివరించాలని ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి అన్నారు. శనివారం డీ హీరేహాళ్ మండలంలోని చెర్లోపల్లిలో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. అనంతరం మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ ఐదేళ్ల పాలనలో సీఎం వైఎస్ జగన్ చేసిన మేలును ఇంటింటా వివరించే బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలు తీసుకోవాలన్నారు. 2019 ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీనీ నెరవేర్చిన ఘనత జగనన్నకు మాత్రమే దక్కిందన్నారు. 2024 ఎన్నికల మేనిఫెస్టో విడుదల తర్వాత టీడీపీకి ప్రచారం చేసేవారు కూడా కరువైపోతారన్నారు. తెలుగుదేశం పార్టీ తరఫున ఎమ్మెల్యేగా పోటీ చేసే వ్యక్తి 2014 లో ఎమ్మెల్యేగా, ప్రభుత్వ చీఫ్ విప్, మంత్రిగా పదవులు అనుభవించారు తప్పా రాయదుర్గం అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదన్నారు. రాయదుర్గంలో వేసిన శిలాఫలకాలు నేటికీ వెక్కిరిస్తున్నాయన్నారు.

ప్రతి కార్యకర్తా సైనికుడిలా పనిచేయాలి..

పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏకమై సైనికుల్లా పని చేయాల్సిన అవసరం ఉందని మెట్టు గోవిందరెడ్డి అన్నారు. జగన్‌మోహన్‌రెడ్డితోనే ప్రజాపాలన సాధ్యమన్నారు. విభేదాలుంటే పక్కనబెట్టి అన్నదమ్ముల్లా ఒక్కటై కలసిమెలసి ప్రచారం చేయాలని కోరారు. అనంతరం చెర్లోపల్లికి చెందిన పెద్ద ఆంజనేయ, బుడ్డప్ప, పూజారి ఎర్రిస్వామి, పూజారి సిద్దప్ప, హెచ్.నుంకన్న, హెచ్.రుద్రప్పకు మెట్టు గోవిందరెడ్డి రూ.10 వేల చొప్పున ఆర్థికసాయం అందించారు. మండల కన్వీనర్ వన్నూర్‌స్వామి, మార్కెట్‌యార్డ్ చైర్మన్ భోజరాజ్‌నాయక్, జిల్లా ఉపాధ్యక్షులు రాళ్ల తిమ్మారెడ్డి, జిల్లా స్టీరింగ్ కమిటీ సభ్యుడు రవీంద్రనాథ్‌రెడ్డి, పులకూర్తి చంద్ర, సర్పంచులు పరమేశ్, సుదర్శనరెడ్డి, రుద్రేష్, మల్లికార్జున, నాయకులు జయరామ్‌రెడ్డి, తిమ్మనగౌడ, రవి, కల్యం సురేష్, అంజిరెడ్డి, స్థానిక చెర్లోపల్లి వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహ స్వామికి మెట్టు పూజలు

బొమ్మనహాళ్: ఉప్పరహాళ్ గ్రామంలో వెలసిన లక్ష్మీనరసింహస్వామి ఉత్సవంలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి పాల్గొన్నారు. లక్ష్మీ నరసింహస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. మండల కన్వీనర్ రామాంజనేయులు, వైస్ ఎంపీపీ రమేష్, సీనియర్ నాయకులు ఎంసీ హెచ్ రాజ్‌కుమా ర్, యోగేశ్వరరెడ్డి, పయ్యావుల సత్యన్న, లాలుసాబ్, మారుతి, వన్నూరుస్వామి, లింగన్న పాల్గొన్నారు.

జగనన్నకు మరోమారు పట్టంకట్టండి



పులచెర్లలో ఇంటింటా ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి

కణేకల్లు: సంక్షేమ సారథి జగనన్నకు మరోమారు పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ యువనేత మెట్టు విశ్వనాథ్‌రెడ్డి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మండలంలోని నల్లంపల్లి, పులచెర్ల, గోపులాపురంలో సర్పంచులు బోయ రవీ, సూర్యప్రకాష్‌చౌదరి, వైస్ సర్పంచు గోపాల్, నాయకులు గోపులాపురం కృష్ణారెడ్డి, నల్లంపల్లి హనుమంతరెడ్డితో కలిసి శనివారం ప్రచారం చేశారు. మాజీ ఎంపీపీ ఆలేరి రాజగోపాల్‌రెడ్డి, జెడ్పీ సభ్యురాలు డి.పద్మావతి, మాజీ సభ్యులు పాటిల్ నాగిరెడ్డి, మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ ఆలూరు చిక్కణ్ణ, కణేకల్లు పట్టణ కన్వీనర్ టీ.కేశవరెడ్డి, పులచెర్ల ఎంపీటీసీ హెచ్.గంగమ్మ, మార్కెట్‌యార్డు మాజీ చైర్ పర్సన్ కె.ఉషారాణీ, యర్రగుంట మాజీ సర్పంచు పాటిల్ చెన్నకేశవరెడ్డి, మండల జేసీఎస్ కన్వీనర్ హనుమంతరావు, నాయకులు రవీప్రకాష్‌రెడ్డి, బోయ నాగరాజు, కాంట్రాక్టర్ రవీ, నల్లంపల్లి హనుమంతరెడ్డి, పర్వతరెడ్డి, బావిగడ్డగారి తిప్పేస్వామి, బోయనేని కిష్టప్ప, పీఏసీఎస్ అధ్యక్షులు పైనేటి తిమ్మప్పచౌదరి, మాజీ అధ్యక్షులు మారెంపల్లి మారెన్న, వై.చంద్రమోహన్‌రెడ్డి, ఎంపీటీసీ వన్నూరుషా, మాజీ సర్పంచు పాటిల్ బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

రోడ్డుకు మరమ్మతు

కుందుర్పి: మండలంలోని ఎర్రగుంట-అల్లాపురం గ్రామాల మధ్య ఉన్న నాలుగు కిలోమీటర్ల రోడ్డును ఎంపీ తలారి రంగయ్య రూ.1.50 లక్షలు వెచ్చించి మరమ్మతు చేయించారు. ఇటీవల రోడ్డు దెబ్బతిని వాహన రాక పోకలకు ఇబ్బందికరంగా ఉండేది. సర్పంచు విశాలాక్షి,గ్రామస్తులు సమస్యను ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన రోడ్డును బాగు చేయించారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

శెట్టూరు: కంబాలపల్లి వద్ద శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో గొల్ల తిమ్మయ్య (30) మృతిచెందగా, మరో వ్యక్తి ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. గ్రామానికి చెందిన తిమ్మయ్య, ప్రసాద్ ద్విచక్రవాహనంపై కుందుర్పి నుంచి కంబాలపల్లికి వెళ్తా నిలిపి ఉన్న ఎడ్లబండిని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తిమ్మయ్య, ప్రసాద్‌ను 108 వాహనంలో కళ్యాణదుర్గం ఆస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించగా, అప్పటికే తిమ్మయ్య మృతిచెందాడు. ప్రసాద్‌ను మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. మృతుడు తిమ్మయ్య భార్య నాగమణి గర్భిణి. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాంభూపాల్ తెలిపారు.

విద్యార్థులకు గాయాలు

వజ్రకరూరు: మండలంలోని కమలపాడు క్రాస్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో పదోతరగతి విద్యార్థులు గాయపడ్డారు.వివరాలు..వజ్రకరూరుకు చెందిన విద్యార్థులు రవితేజ, నరేష్, అజయ్ కొనకొండ్లలో పదోతరగతి పరీక్ష రాసి, ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా, కమలపాడు వద్ద కారు ఢీకొనింది. గాయపడిన వారిని గుంతకల్లు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.